కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నుంచి అవార్డు స్వీకరిస్తున్న డీజీ శిఖా గోయల్

రాష్ట్ర 'సైబర్ సెక్యూరిటీ'కి జాతీయ అవార్డు

- **క్రిమినల్ నెట్‌వర్క్‌ ఛేదించే మాడ్యూల్స్ అభివృద్ధికి ప్రశంస**
- **అమిత్‌షా నుంచి అవార్డు అందుకున్న డీజీ శిఖా గోయల్**

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (నమస్తే తెలంగాణ): సైబర్ నేరాల అదుపునకు విశేష కృషి చేస్తున్న తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతిష్ఠాత్మక 'సమన్వయ ప్లాట్‌ఫామ్' పురస్కారం దక్కింది. సైబర్ నేరాలను నియంత్రించడానికి, సైబర్ నేరస్తుల నెట్‌వర్క్‌ను ఛేదించి, విచ్ఛిన్నం చేసే మాడ్యూల్స్‌ను అభివృద్ధి చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం కొనియాడింది. మంగళవారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఐ4సీ తొలి వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా జరిగింది. సైబర్ నేరాల అదుపులో విశేషంగా కృషి చేస్తున్న తెలంగాణ కీర్తిని కొనియాడి సమన్వయ పురస్కారాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, సహాయ మంత్రి బండి సంజయ్ ప్రదానం చేశారు. రాష్ట్రం తరపున సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ శిఖాగోయల్, ఎస్పీ దేవేందర్‌సింగ్ ఆ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ వారికి అభినందిదనలు తెలిపారు.

• 'సైబర్ పాఠాలు బోధిస్తున్న వినాయకుడు '

సిద్దిపేట జిల్లా దుబ్బాకలో యువ కిరణం స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయకుడు సైబర్ నేరాలపై ప్రజలకు పాఠాలు బోధిస్తూ ఆకట్టుకుంటున్నాడు. దీనిపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్‌చేశారు. 'సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ వినూత్న ఆలోచనతో వినాయక మండపాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మండపానికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. – హైదరాబాద్, నమస్తే తెలంగాణ

• ఆదిలాబాద్‌లో ఆశ కార్యకర్తల ఆందోళన

పారితోషికం లేని సర్వేలను తమతో చేయించకూడదని, పెండింగ్‌లో ఉన్న సర్వేల బిల్లులను చెల్లించాలని ఆశ వర్కర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు మంగళవారం ఆదిలాబాద్‌లోని డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తమ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. – ఎదులాపురం

• బిల్లుల కోసం మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

పెండింగ్ బిల్లులు చెల్లించడంతోపాటు పని భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్ అంశాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 14లోగా తమ డిమాండ్లను నెరవేర్చకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. – కామారెడ్డి

సంచార జాతి కుటుంబాలకు సాయం చేయండి

ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్‌కు సంచార జాతుల సంఘం వినతి

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (నమస్తే తెలంగాణ): ఎంబీసీ కులాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం చేయాలని సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ తిపిరిశెట్టి మంగళవారం హైదరాబాద్‌లో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ ద్వారా సరైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఒంటెద్దు నరేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగజోగి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మిజోరం గవర్నర్ హెల్త్ బులెటిన్ విడుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (నమస్తే తెలంగాణ): మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని స్టార్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఐదు రోజులు గా జ్వరం, ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నట్టు హెల్త్ బులెటిన్‌లో పేర్కొన్నారు.

మొండి రోగాలకు బయాలజీ టూల్స్

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 10 (నమస్తే తెలంగాణ) : సికిల్ సెల్ వంటి మొండి రోగాలను నియంత్రించేలా సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ సంస్థ పరిశోధనలు ముమ్మరం చేసింది. ప్రత్యేకంగా డెవలప్ చేసిన బయాలజీ టూల్స్ ద్వారా డాక్టర్ చండక్ బృందం సికిల్ సెల్ నియంత్రణపై జాతీయ స్థాయిలో పలు అధ్యయనాల్లో భాగస్వామ్యంతో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో సీసీఎంబీ అభివృద్ధి చేసిన మాలిక్యులర్ బయాలజీ టూల్స్ వైద్య రంగంలో జన్యుపరంగా వ్యాధి మూలాలను కట్టడి చేయడంలో ఎంతగానో సాయపడనున్నాయి.

బైక్‌ను స్వాధీనం చేసుకున్న ట్రాఫిక్ పోలీసులు

యువకుడి ఆత్మహత్యాయత్నం

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 10 : అతివేగంతో వెళ్తున్న ఓ యువకుడిని ఆపి పోలీసులు బండిని స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించడంతో సదరు యువకుడు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. ఈ ఘటన హైదరాబాద్– బెంగుళూరు జాతీయ రహదారిపై శంషాబాద్ మండలం తొండుపల్లి టోల్‌గేట్ వద్ద మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. టోల్‌గేట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా అతివేగంతో వస్తున్న యువకుడిని ఆపి చెక్ చేశారు. బైక్‌ను స్టేషన్‌కు తరలించడం తో ఆ యువకుడు బండి తిరిగివ్వకుం టే చనిపోతానంటూ భయపెట్టాడు. రోడ్డుపై పరుగులు తీస్తూ వాహనాలకు అడ్డుగా వెళ్లాడు. పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించగా స్వల్ప గాయాలయ్యాయి. అతడు నాగర్‌కర్నూల్‌కు చెందిన శివ అని, మద్యం మత్తులో ఉన్నాడని పోలీసులు చెప్పారు. గతంలో మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఓ కేసులో అతడు నిందితుడని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి యువకుడిని 108లో శంషాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు.

చింకారాలకు ముప్పు

- **నల్లమలలో అరుదైన అతిచిన్న జింక జాతి ఆనవాలు**
- **మానవ సంచారంతో పొంచి ఉన్న ప్రమాదం**

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (నమస్తే తెలంగాణ): నల్లమలలో అరుదైన అతిచిన్న జింక జాతి (చింకారాల) మనుగడకు ముప్పు పొంచి ఉన్నది. దేశంలోని థార్ ఎడారితోపాటు కర్ణాటకలోని యాడహల్లి అభయారణ్యంలో మాత్రమే కన్పించే అరుదైన చింకారాలు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని మద్దిమడుగు రేంజ్‌లో పదుల సంఖ్యలో ఉన్నాయి.

మానవసంచారం, ఆవుల మందలతో..

మద్దిమడుగు ప్రాంతంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పబ్బతి ఆంజనేయస్వామి ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. దీంతోపాటు నల్లమలలో వేలసంఖ్యలో ఆవుల మందలను వదులుతున్నారు. చిన్ని చిన్న మొక్కలు, నేలపై తక్కువ ఎత్తులో ఉండే గడ్డి మాత్రమే చింకారాలకు ఆహారం. కాగా, ఈ ప్రాంతంలో సంచరిస్తున్న ఆవుల మందలతో ఆహారపు పోటీ నెలకొన్నది. స్థానిక గ్రామాల నుంచి కాకుండా నల్లగొండలోని కంభాలపల్లి, చందంపేట పరిసర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో ఆవుల మందలను కృష్ణా తీరంలోని నల్లమలలో వదులుతున్నారు. దీంతో జంతువుల నుంచి వన్యప్రాణులకు సంక్రమించే జూనోసిస్ వ్యాధులకు చింకారాలు లోనయ్యే అవకాశం ఉన్నది.

కనుమరుగయ్యే దశలో చింకారా జాతి

చింకారా జాతి జింకలు కనుమరుగయ్యే దశలో ఉన్నాయి. పూర్తిగా గడ్డి మైదానాలు, పొదలతో కూడి న అడవుల్లో నివసించేందుకే చింకారాలు ఇష్టపడతాయి. అతి సున్నితమైన ఈ జీవులకు వేట, మానవ సంచారం, ఇతర జంతువులతో ముప్పు ఉందని అటవీ అధికారులు చెబుతున్నారు.

జీవవైవిధ్యంలో చింకారాల పాత్ర కీలకం

చింకారాలు నల్లమలలో ఉన్నాయి. జింక జాతికి చెందిన ఈ ప్రాణులు అతి సున్నితమైనవి. పులుల సంతతి పెరిగేందుకు, జీవవైవిధ్యంలో వీటి పాత్ర కీలకం. నల్లమల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో వీటి సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నాం.
– డీఎఫ్‌వో రోహిత్ గోపిడి

తెలంగాణ సాయుధ పోరాటానికి మతం రంగు!

పోరాట యోధుల ఫొటో ఎగ్జిబిషన్‌లో సీపీఐ నేత చాడ ఆరోపణ

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (నమస్తే తెలంగాణ): తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లిం గొడవలుగా చిత్రీకరించేందుకు బీజేపీ కుట్ర చేస్తున్నదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి విమర్శించారు. సాయుధ పోరాటానికి మతం రంగు పులిమే బీజేపీ కుటిల ప్రయత్నాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ట్యాంక్‌బండ్‌పై సీపీఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల ఫొటో ఎగ్జిబిషన్‌ను చాడ వెంకట్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని, హైదరాబాద్‌లో తెలంగాణ సాయుధ పోరాట యోధుల స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ చరిత్రను వక్రీకరించి రాసిన వారికి కనువిప్పు కలిగేలా వాస్తవాలను తెలియజేస్తూ చరిత్రను తిరిగి రాస్తామన్నారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ సాయుధ పోరాట ఫలితంగా పేదలకు 10 లక్షల ఎకరాల భూ పంపిణీ జరిగిందన్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టెండరు నం. 06/2024-25 Sr.DEE/TR/HYB PUB/0895

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ట్రాక్షన్/ హైదరాబాద్ వారు టెండరు నం. **06/2024-25/Sr.DEE/TR/HYB,** ముగింపు తేది **03-10-2024న 15.00 గంటల** వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు. బిడ్డర్లు తమ ఒరిజినల్/సవరించిన బిడ్లు ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే దాఖలు చేయాలి. ఈ టెండరుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అంగీకరించబడవు మరియు ఏదైనా స్వీకరించబడిన మాన్యువల్ ఆఫర్ తిరస్కరించబడుతుంది.

క్ర.సం. 1, పని వివరణ: **టెండరు నం.06/ 2024-25/Sr.DEE/TR/HYB: హైదరాబాద్ డివిజన్**–పాండురంగస్వామి రోడ్డు (PASR) వద్ద అదనపు లూప్‌లైన్ ఏర్పాటు–ఎలక్ట్రికల్ TRD అరేంజ్‌మెంట్స్.
సుమారు వ్యయం (రూ): రూ. 2,26,68,256.66/-, **బయానా (రూ):** రూ. 2,63,400.00, **పూర్తిచేయుకాలం:** 6 నెలలు, **ముగింపు తేది:** 03-10-2024.

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in

టెండరు యొక్క పూర్తి వివరాలను చూడగలిగే నోటీసు బోర్డు ప్రదేశం: సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ట్రాక్షన్/హైదరాబాద్, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్–500025

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ ట్రాక్షన్, హైదరాబాద్

టెండరు ప్రకటన నం. 22 CWMLGDS-ET-2024-25 తేది: 09-09-2024 PUB/0897

టెండరు నం. 22-CWMLGDS-ET-2024-25కి సంబంధించి భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్/ లాలాగూడ వారు ఇ-టెండర్లు కోరుతున్నారు మరియు ముగింపు తేది: 10-10-2024న 11.00 గం.లకు. బిడ్డర్లు తమ ఒరిజినల్/రివైజ్డ్ బిడ్లను ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలరు. ఈ టెండరుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏదేని అటువంటి మాన్యువల్ ఆఫర్ స్వీకరించినప్పటికి తిరస్కరించ బడుతుంది.
కాంట్రాక్టర్లు నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్ మొ॥వంటి IREPS పోర్టల్‌లో లభించే **ఆన్‌లైన్ చెల్లింపు విధానాల ద్వారా మాత్రమే** టెండరు డాక్యుమెంటు ధర మరియు బయానా నిమిత్తం ఈ టెండరుపై చెల్లింపులు చేసేందుకు అనుమతించబడతారు. డిమాండ్ డ్రాఫ్ట్, బ్యాంకర్స్ చెక్, డిపాజిట్ రిసీప్ట్‌లు, FDR మొదలగు వాటి ద్వారా మాన్యువల్ చెల్లింపులు అనుమతించబడవు.

క్ర.సం.1 టెండరు నం. 22-CWMLGDS-ET-2024-25. తేది: 09.09.2024, **పని వివరణ:** క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ, సికింద్రాబాద్ OHE టవర్ వ్యాగన్ల యొక్క కమ్మిన్స్ తయారీ డీజిల్ ఇంజిన్ మోడల్స్– NT 855 R1 (10 నెంబర్స్) మరియు VTA 1710L (01 నెంబర్) ఇ-చెక్ షెడ్యూల్ ఓవర్‌హాలింగ్. **అంచనా వ్యయము:** రూ. 2,67,21,726.00 (రెండు కోట్ల అరవై ఏడు లక్షల ఇరవై ఒక్క వేల ఏడు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) **బయానా:** రూ. 2,83,600/- (రెండు లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల రూపాయలు మాత్రమే) **పూర్తిచేయు కాలము:** 24 నెలలు. **ముగింపు తేది:** 10-10-2024, 11.00 గంటలకు.

1. **వెబ్‌సైట్ వివరాలు : www.ireps.gov.in**

2. **టెండరు పూర్తి వివరాలు చూసేందుకు నోటీస్ బోర్డ్ గల ప్రదేశం:** చీఫ్ వర్క్ షాప్ మేనేజర్ కార్యాలయం, క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ, సికింద్రాబాద్–500017.

తదుపరి టెండరు నిబంధనలు/వివరాలు (టెండరు డాక్యుమెంట్లలో లభించును) కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్, సవరణ కొరకు మా వెబ్‌సైట్ **https://www.ireps.gov.in/** దర్శించండి.
చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, CWS, లాలాగూడ, సికింద్రాబాద్

తొలి ప్రైవేట్ స్పేస్‌వాక్

కేప్ కెనావెరల్: ప్రపంచ కుబేరుడు మస్క్‌కు చెందిన 'స్పేస్ ఎక్స్' సరికొత్త చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైంది. అంతరిక్షంలో తొలిసారి బుధ లేదా గురువారాల్లో ప్రైవేట్ స్పేస్‌వాక్ నిర్వహించేందుకు నలుగురు వ్యోమగాములను 'ఫాల్కన్-9' రాకెట్ ద్వారా రోదసిలోకి పంపింది.

టెండరు నం. 19A-RSP-24-25-Sr.DEE-M-HYB. PUB/0896

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/నిర్వహణ/ హైదరాబాద్ వారు ముగింపు తేది 04-10-2024న 15.00 గంటల వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు. బిడ్డర్లు తమ ఒరిజినల్/సవరించిన బిడ్లు ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే దాఖలు చేయాలి. ఈ టెండరుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అంగీకరించబడవు మరియు ఏదైనా స్వీకరించబడిన మాన్యువల్ ఆఫర్ తిరస్కరించబడుతుంది.

క్ర.సం: 1, పని వివరణ: టెండరు నం.: 19A-RSP-24-25-Sr.DEE-M-HYB: హైదరాబాద్ డివిజన్: 'సి' బ్లాక్ రైల్ నిలయంలో 4వ అంతస్తు వద్ద ఎలక్ట్రికల్ ఆఫీస్ మరియు ఛాంబర్స్ యొక్క మరమ్మతులు/ పునర్నిర్మాణం – ఎలక్ట్రికల్ అరేంజ్‌మెంట్స్. **సుమారు వ్యయం (రూ):** రూ. 59,00,002/-, **బయానా: (రూ):** రూ. 1,18,000/-, **పూర్తిచేయుకాలం:** 6 నెలలు, **ముగింపు తేది:** 04-10-2024.

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in.

టెండరు యొక్క పూర్తి వివరాలను చూడగలిగే నోటీసు బోర్డు ప్రదేశం: సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ నిర్వహణ/ హైదరాబాద్, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్–500071

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, హైదరాబాద్

ఇ-టెండరు ప్రకటన నెం.: 06/Dy. CSTE/CN/GTL/2024, తేది: 10-09-2024. PUB/0898

దిగువ పని కొరకు భారత రాష్ట్రపతి తరపున **డిప్యూటీ చీఫ్ సిగ్నల్ మరియు టెలికమ్యూనికేషన్ ఇంజినీర్ (నిర్మాణం), దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్**వారు సమర్థ అధికారి యొక్క ఆమోదంతో 03-10-2024న 11.00 గంటల వరకు ఇ-టెండరు (ఓపెన్) కోరుతున్నారు.

1. **టెండరు నెం:** G-SG-CN-GTL-11-2024.
2. **పని పేరు:** (1) గుంతకల్ స్టేషన్ వద్ద డిస్ట్రిబ్యూటెడ్ ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ యొక్క ఏర్పాటుకు సంబంధించి MACLS అవుట్‌డోర్ పనులు. (2) గుంతకల్ బైపాస్ స్టేషన్ వద్ద సెంట్రలైజ్డ్ ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ ఏర్పాటు ద్వారా MACLS అవుట్‌డోర్ మరియు ఇండోర్ పనులు మరియు (3) గుంటూరు–గుంతకల్ డబ్లింగ్‌కు సంబంధించి గుంతకల్ స్టేషన్ & గుంతకల్ బైపాస్ స్టేషన్ల వద్ద S&T గేర్స్ యొక్క షిఫ్టింగ్.
3. **పని అంచనా విలువ:** రూ. 19,46,39,075.82.
4. **బయానా:** రూ. 11,23,200.00.
5. **పని పూర్తిచేయు కాలం:** 15 (పదిహేను) నెలలు
6. **బిడ్డింగ్ విధానం:** రెండు ప్యాకెట్ విధానం

1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం వెబ్‌సైట్ **https://ireps.gov.in**కు లాగిన్ అవ్వండి.
2. టెండరుదార్లు టెండరు దాఖలు కాలం యొక్క ప్రారంభ తేదీ వరకు ఏదేని సవరణ (ఆన్‌లైన్ జారీ మాత్రమే) కోసం చూడవలెను.

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్ (నిర్మాణం), గుంతకల్.
A1153

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

మహారాష్ట్రలో ఎన్నికల వేడి

- **దీపావళి తర్వాత ఎన్నికలకు అవకాశం**
- **కసరత్తు ప్రారంభించిన ఎన్నికల సంఘం**
- **మహాయుతి వర్సెస్ మహా వికాస్ అఘాడీ**
- **రెండు కూటముల మధ్య హోరాహోరీ**
- **తేలనున్న శివసేన, ఎన్సీపీ భవిష్యత్తు**
- **సర్వేల్లో మహా వికాస్ అఘాడీకి మొగ్గు**

ముంబై, సెప్టెంబర్ 10 (నమస్తే తెలంగాణ): మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల హీట్ మొదలైంది. దీపావళి తర్వాత రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. ఈ నెల 13న జిల్లాల కలెక్టర్లతో ఈసీ సమీక్ష నిర్వహించనుంది. కాగా, అధికారాన్ని కాపాడుకోవాలనే లక్ష్యంతో బీజేపీ, శివసేన(షిండే), ఎన్సీపీ(అజిత్)తో కూడిన మహాయుతి కూటమి ఎన్నికల బరిలో దిగుతున్నది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఇచ్చిన జోష్‌ను కొనసాగించి రాష్ట్రంలో అధికారం దక్కించుకునేందుకు కాంగ్రెస్, శివసేన(ఠాక్రే), ఎన్సీపీ(శరద్ పవార్)తో కూడిన మహా వికాస్ అఘాడీ ప్రయత్నిస్తున్నది. దీంతో రెండు కూటముల మధ్య హోరాహోరీ పోరు నెలకొన్నది. ఈ ఎన్నికలు రాష్ట్రంలో అధికారం ఎవరిదో నిర్ణయించడంతో పాటు శివసేన, ఎన్సీపీల భవిష్యత్తును కూడా తేల్చేయనున్నాయి. ఈ నేపథ్యంలో రెండు కూటములకు ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారాయి.

ఏ ప్రాంతంలో ఎవరిది హవా?

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పటికే సర్వేల జోరు మొదలయ్యింది. అయితే, పలు ప్రాంతాల్లో మహాయుతి, ఇంకొన్ని ప్రాంతాల్లో మహా వికాస్ అఘాడీకి సానుకూలత ఉన్నట్టు సర్వేలు చెప్తున్నాయి. విదర్భలోని 62 సీట్లలో మహా వికాస్ అఘాడీ అధిపత్యం ఉంటుందని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. ఖాందేష్‌లోని 47 సీట్లలో రెండు కూటములకు సమానంగా విజయావకాశాలు ఉన్నాయని విశ్లేషిస్తున్నారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కంచుకోట అయిన థాణేతో పాటు కొంకణ్ బెల్ట్‌లోని 39 సీట్లలో మాత్రం మహాయుతి కూటమికి మొగ్గు కనిపిస్తున్నట్టు చెప్తున్నారు. థాణేలో షిండే వైపు నిలుస్తున్న మరాఠా ఓటర్లు ముంబైలో మాత్రం ఉద్ధవ్ ఠాక్రేకు అనుకూలంగా ఉన్నారని, ముంబై బెల్ట్‌లోని 36 నియోజకవర్గాల్లో మహాయుతిపై మహా వికాస్ అఘాడీకి స్పష్టమైన ఆధిక్యం కనిపిస్తున్నట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పవార్ కుటుంబానికి పట్టున్న పశ్చిమ మహారాష్ట్రలోని 58 సీట్లతో పాటు, మరాఠ్వాడాలోని 46 స్థానాల్లో మహా వికాస్ అఘాడీకి సానుకూలత ఉన్నట్టు చెప్పున్నారు. మహాయుతి కంటే మహా వికాస్ అఘాడీకే రాష్ట్రంలో మొగ్గు కనిపిస్తున్నదని లోక్‌పోల్ సర్వే పేర్కొన్నది.

లోక్‌సభ ఫలితాలు రిపీట్ అవుతాయా?

మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికల్లో మహాయుతి కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కూటమి కేవలం 17 సీట్లతో సరిపెట్టుకోగా, మహా వికాస్ అఘాడీ 30 సీట్లు గెలుచుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత, శాంతిభద్రతలు దెబ్బతినడం, అధిక ధరలు, ఛత్రపతి శివాజీ విగ్రహం కూలడం, మరాఠాల రిజర్వేషన్ల ఉద్యమం, నిరుద్యోగం, మహారాష్ట్ర నుంచి పలు ప్రాజెక్టులు గుజరాత్‌కు వెళ్లిపోవడం వంటి అంశాలు మహాయుతి కూటమికి వ్యతిరేకంగా మారాయి. మరోవైపు మూడు పార్టీల మధ్య సమన్వయలేమి, సీట్ల పంపకాలు, సీఎం అభ్యర్థిత్వంపై నిర్ణయం తీసుకోలేకపోవడం వంటి అంశాలు మహా వికాస్ అఘాడీకి ప్రతికూలంగా ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

కేదార్‌నాథ్ మార్గంలో విరిగిన కొండచరియలు

ఐదుగురి మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10: కేదార్‌నాథ్ వెళ్లే మార్గంలో భారీ వర్షాల కారణంగా పెద్ద ఎత్తున కొండచరియలు విరిగిపడగా, ఐదుగురు యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సోమవారం రాత్రి కేదార్‌నాథ్ జాతీయ రహదారిపై సోన్‌ప్రయాగ, గౌరీకుండ్ మధ్య ఈ ఘటన చోటుచేసుకున్నది. కేంద్ర, రాష్ట్ర విపత్తు సహాయక బృందాలు అక్కడికి చేరుకొని, ఘటనాస్థలం నుంచి ఐదు మృతదేహాల్ని వెలికితీసినట్టు రుద్రప్రయాగ్ విపత్తు నిర్వహణ అధికారి నందన్ సింగ్ రాజ్వార్ చెప్పారు. శిథిలాల కింద మరికొంత మంది యాత్రికులు చిక్కుకుపోయి ఉండొచ్చునని పోలీసులు తెలిపారు. జమ్ముకశ్మీర్‌లో వైష్ణోదేవి ఆలయాన్ని చేరుకునేందుకు కొత్తగా ఏర్పాటుచేసిన మార్గంలో సోమవారం కొండచరియలు విరిగిపడి ఇద్దరు మహిళా యాత్రికులు చనిపోయారు.

5 వేల సైబర్ కమెండోలు.. ఆన్‌లైన్ రిజిస్ట్రీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10: సైబర్ భద్రతను మరింత పటిష్ఠం చేయడం కోసం కేంద్రం కీలక చర్యలు ప్రకటించింది. 5 వేల మంది సైబర్ కమెండోల నియామకం, వెబ్ ఆధారిత డాటా రిజిస్ట్రీ, సైబర్ నేరాల సమచారం పంచుకొనే పోర్టల్, జాతీయ అనుమానితుల రిజిస్ట్రీని ఏర్పాటు చేయనున్నట్టు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. సైబర్ నేరాలకు హద్దులు లేవని.. సైబర్ భద్రత లేకుండా జాతీయ భద్రత అసాధ్యమని అన్నారు. మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన భారత సైబర్ నేరాల సహకార కేంద్రం(ఐ4సి) మొదటి వ్యవస్థాపక దినోత్సవంలో అమిత్ షా ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్రాలకు సంబంధించిన సంబంధిత సంస్థల ప్రతినిధులతో సైబర్ నేరాల తగ్గింపు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

సమాన అవకాశాలు ఉంటే రిజర్వేషన్లు రద్దు చేస్తాం

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ వ్యాఖ్య

వాషింగ్టన్, సెప్టెంబర్ 10: అందరికీ సమానమైన అవకాశాలు ఉన్నప్పుడు రిజర్వేషన్లు రద్దు చేయడం గురించి ఆలోచిస్తామని, ఇప్పుడు భారత్‌లో అందరికీ సమాన అవకాశాలు లేవని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అమెరికా పర్యటనలో భాగంగా వాషింగ్టన్‌లోని జార్జ్‌టౌన్ యూనివర్సిటీ విద్యార్థులతో ఆయన మాట్లాడారు. దేశంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీల జనాభా 90 శాతం ఉందని, కానీ దేశంలోని మొదటి 200 వ్యాపారుల్లో, అత్యున్నత న్యాయస్థానాల్లో, మీడియాలో వీరి భాగస్వామ్యం దాదాపు శూన్యమని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంలో 78 మంది కార్యదర్శులు ఉంటే వీరిలో ఒకే ఒక్క గిరిజనుడు, ముగ్గురు దళితులు, ముగ్గురు ఓబీసీలు, ఒక్క మైనారిటీ మాత్రమే ఉన్నారని అన్నారు. కులగణన ద్వారానే దేశంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల స్థితిగతులు తెలుస్తాయని పేర్కొన్నారు.

రాహుల్ వ్యాఖ్యలపై వివాదం

వర్జీనియాలో రాహుల్ గాంధీ వ్యాఖ్యలు వివాదంగా మారాయి. 'ఇవాళ భారత్‌లో పోరాటం రాజకీయాల కోసం కాదు. ఒక సిక్కు టర్బన్ ధరించి, గురుద్వారాకు వెళ్లడానికి అనుమతిస్తారా అనే దానిపై పోరాటం జరుగుతున్నది. అన్ని మతాల కోసం జరుగుతున్న పోరాటం ఇది' అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పురి తప్పుబట్టారు. రాహుల్ మాట్లాడిన భాష ఖలిస్థానీ వేర్పాటువాది గురుత్వంత్ సింగ్ పన్నూను పోలి ఉందని ఆరోపించారు. ఆయన విదేశాలకు వెళ్లి దేశ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారని, ఇది దేశద్రోహమని మరో మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు.

సుప్రీం ఆదేశాలను ధిక్కరించి..!

- **నిరసనలు కొనసాగిస్తున్న కోల్‌కతా జూనియర్ డాక్టర్లు**
- **చర్చలకు రావాలంటూ సీఎం మమతా బెనర్జీ ఆహ్వానం**

కోల్‌కతాలో స్వాస్థ్య భవన్ వైపు నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్లు

కోల్‌కతా, సెప్టెంబర్ 10: కోల్‌కతా ఆర్‌జీ కర్ దవాఖాన హత్యాచార ఘటనపై నిరసన చేపడుతున్న జూనియర్ డాక్టర్లు సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలను ధిక్కరించారు. మంగళవారం ఐదు గంటల్లోపు విధుల్లోకి చేరాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ తమ ఆందోళన కొనసాగించారు. 32వ రోజైన మంగళవారం కూడా విధులు బహిష్కరించి తమ నిరసనను కొనసాగించారు. మరో వైపు, సమస్యల పరిష్కారం కోసం సచివాలయానికి చర్చలకు రావాల్సిందిగా జూనియర్ డాక్టర్లను బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆహ్వానించారు. దీనిని జూనియర్ డాక్టర్లు తిరస్కరించారు.

నాలుగేండ్లు ఏం చేశారు?

మలయాళ సినీ పరిశ్రమలో మహిళల వేధింపులపై జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన నివేదికపై ఎలాంటి చర్య తీసుకోకుండా స్తబ్దుగా, నిష్క్రియాత్మకంగా ఉండటం పట్ల కేరళ రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు తప్పుబట్టింది. నివేదిక ఇచ్చిన నాలుగేండ్ల తర్వాత మాత్రమే చర్యలు ప్రారంభించిందని, ఇన్నాళ్లు ప్రభుత్వం ఏం చేసిందనిజస్టిస్‌లు ఏకే జయశంకరన్ నంబియార్, సీఎస్ సుధాలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. వెంటనే కమిటీ పూర్తి నివేదికను (సిట్)కు అప్పగించాలని ఆదేశించింది

హేమ కమిటీతో ఆదర్శం: పినరయి

దేశంలోని ఏ రాష్ట్రం చేయని విధంగా చలన చిత్ర పరిశ్రమపై వచ్చిన ఆరోపణలపై తమ ప్రభుత్వం జస్టిస్ హేమ కమిటీని వేసి ఆదర్శంగా నిలిచిందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పేర్కొన్నారు.

మహిళా అధికారిపై వింగ్ కమాండర్ లైంగిక దాడి!

- **కేసు నమోదు చేసిన పోలీసులు**
- **విచారణకు ఆదేశించిన ఐఏఎఫ్**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10: భారత వైమానిక దళంలోని ఉన్నత అధికారిపై అత్యాచారం ఆరోపణలు జమ్ముకశ్మీర్‌లో సంచలనం సృష్టించాయి. జమ్ముకశ్మీర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ వింగ్ కమాండర్ తనపై లైంగిక దాడి చేయడమే కాక, మానసికంగా వేధిస్తున్నాడని మహిళా ఫ్లయింగ్ అధికారి ఆరోపించారు. ఆమె ఫిర్యాదు మేరకు ఐఏఎఫ్ అంతర్గత విచారణకు ఆదేశించింది. జమ్ముకశ్మీర్‌లోని బుద్గాం పోలీసు స్టేషన్‌లో వింగ్ కమాండర్‌పై కేసు నమోదు చేశారు. బాధితురాలి కథనం ప్రకారం ఈ ఘటన 2023, డిసెంబర్ 31న న్యూఇయర్ వేడుకల్లో జరిగింది. ఆఫీసర్స్ క్లబ్‌లో జరిగిన పార్టీలో ఆ అధికారి తన గదిలో లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు ఆరోపించారు.

ఇజ్రాయెల్ దాడిలో 19 మంది మృతి

డెయిర్ అల్-బలాహ్, సెప్టెంబర్ 10: గాజాలోని ఓ రక్షణ గుడారంపై మంగళవారం ఇజ్రాయెల్ జరిపిన దాడిలో కనీసం 19 మంది చనిపోయారని గాజా ఆరోగ్య శాఖ వెల్లడించింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. అయితే ఆ గుడారంలో తల దాచుకున్న హమాస్ ఉగ్రవాదులను ఏరివేయడం కోసమే గురి చూసి ఆయుధాలతో దాడులు చేసినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. మృతుల సంఖ్యపై విభేదించింది. ఇజ్రాయెల్ ప్రకటనను హమాస్ ఖండించింది.

రష్యాకు ఇరాన్ ఆయుధాలు!

లండన్: రష్యాకు ఇరాన్ ఆయుధాలు సరఫరా చేస్తున్నదని అమెరికా, బ్రిటన్ మంగళవారం ఆరోపించాయి. ఉక్రెయిన్‌పై దాడికి ఉపయోగపడేలా ఇరాన్ స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణులను రష్యాకు పంపుతున్నదని పేర్కొన్నాయి. ఈ సందర్భంగా తమ దౌత్యవేత్తల కీవ్ ఉమ్మడి సందర్శనకు ముందు మాస్కో, టెహ్రాన్‌పై ఆంక్షలు విధిస్తున్నట్టు ప్రకటించాయి. లండన్‌ను సందర్శించిన అమెరికా కార్యదర్శి ఆంటోని బ్లింకెన్ బ్రిటిష్ విదేశీ కార్యదర్శితో మాట్లాడుతూ ఇలా ఆయుధాలు సరఫరా చేయడం వల్ల సంక్షోభం మరింత తీవ్రతరం అవుతుందని హెచ్చరించినా ఇరాన్ లెక్కచేయలేదని అన్నారు.